మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



విలేకరులు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేకరులు కావలెను.

(అనుభవం గల వారికి ప్రాధాన్యత)

ప్రజావాణి

Ph:9440032006



| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 29.03.2026 | సంపుటి : 01 | సంచిక : 82 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 29.03.2026 | Volume : 01 | Issue : 82 | Pages : 08 | Cost : 2/- |


## మూసీని అడ్డుకుంటే
# శివతాండవమే..

**ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు**

**మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం**

**దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం**

**మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్**



**రంగారెడ్డి,మార్చి28 :** రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ మిగతా2లో...

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ
# విమానాశ్రయం

**నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం**

**ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ**

**నోయిడా మూఢనమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య**

**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు**



**న్యూఢిల్లీ,మార్చి28 :** మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని మిగతా2లో...

## కంచె చేను మేసినట్లుగా ఉంది

మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా

నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది

మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్

హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..
# అది అమరావతి

**గతంలో మూడు రాజధానుల పేరిట వైసిపి నాటకాలు**

**భూములు ఇచ్చిన రైతులను కేసులో హింసించారు**

**బలమైన నాయకుడు చంద్రబాబు వల్లనే అభివృద్ధి సాధ్యం**

**అందుకే కూటమి కట్టి ఎన్నికల్లో పోటీ చేశాం**

**అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్**



**అమరావతి,మార్చి28 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం మిగతా2లో...




## చిన్నారులకు పౌష్టికాహారం
# తొలిముద్ద

- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

## వైభవంగా శ్రీసీతరామ
# పట్టాభిషేకం

- వేడుకలో పాల్గొన్న గవర్నర్ శుక్లా




## తెలంగాణలో
# క్రీడా స్ఫూర్తికి చర్యలు

**గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం**

**ఎల్బీ స్టేడియంలో క్రీడలను ప్రారంభించిన సిఎం**



**హైదరాబాద్,మార్చి28 :** ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. మిగతా2లో...

## కాళేశ్వరం అవినీతికి
# కెసిఆర్ బాధ్యుడు

**అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం**

**కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు**

**మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్**



**కరీంనగర్,మార్చి28 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మిగతా2లో...




## విజయవాడలో ఐజెయూ ప్లీనరీ

**ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ,మార్చి28 :** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ సమావేశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రులు పార్థసారథి, మిగతా2లో...

## పోలీస్ శాఖపై
# తీవ్ర నిర్లక్ష్యం

**నియామకాల్లో తీరని జాప్యం**

**ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి**

**అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్**



**హైదరాబాద్,మార్చి28 :** పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం

# అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో-లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు. కార్యక్రమంలో యూపి సిఎం యోగి, కేంద్రమంత్రి రమ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని..అది అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిపై చర్చలో శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించ లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవని, చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి.. కార్యాలయాలు లేకపోయినా టెంట్ వేసుకొనైనా పని చేద్దామని ఆశించారన్నారు. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా.. ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలచుకుంటే బాధేస్తోంది. అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక.. అమరావతిపై కక్ష కట్టారు. అమరావతి రైతులకు మద్దతుగా నేను వెళ్తే.. ముళ్ల కంచెలు వేశారు. వైకాపా హయాంలో శాసన సభ్యులకే రక్షణ లేకపోతే.. రైతులకు ఎలా ఉంటుంది? రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైకాపా హయాంలో హింసించారు. వైకాపా హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. రాజధాని సమస్యను పరిష్కరించకపోగా.. కఠినం చేశారు. వైకాపా మళ్లీ వస్తే.. పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైకాపా మళ్లీ రాదు.. వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనమంతా ఒకే మాటపై ఉండాలని అన్నారు. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు. దీనికి కట్టుబడి ఉన్నాం. చట్టసభల్లో కూర్చొని దాడులు చేస్తామంటే.. చూస్తూ ఊరుకోం అన్నారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉంటేనే.. పెట్టుబడులు వస్తాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేటప్పుడు చంద్రబాబును అందరూ విమర్శించారు. ప్రపంచబ్యాంకుతో కుమ్మక్కయ్యారని ఆరోపించేవాళ్లు. రాజకీయ నేత ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. దార్శనికుడు ఒక తరం గురించి ఆలోచిస్తాడని పవన్ అన్నారు.

# మూసీని అడ్డుకుంటే శివతాండవమే...

(మొదటి పేజీ తరువాయి)

నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్‌ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎ÷-లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# కంచె చేను మేసినట్లుగా ఉంది

**హైదరాబాద్,మార్చి28 :** అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్ష్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

**హైదరాబాద్,మార్చి28 :** దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీాపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీా సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతరామ పట్టాభిషేకం

**భద్రాచలం,మార్చి28 :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో జయ జయ నీరాజనాల మధ్య దేవదేవుడికి అర్చకులు సమస్త నదీ జలాలతో అభిషేకం చేశారు. ఈ పుణ్య జలాన్ని భక్తులపై చిలకరించి సమస్త లోకాలు శుభాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు పలికారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

# విజయవాడలో ఐజెయూ ప్లీనరీ

(మొదటి పేజీ తరువాయి)

నిమ్మల రామానాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీడియాతో తనకు మంచి సంబంధం ఉందన్నారు. 1996లో ప్రెస్ అకాడమీ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. రాజకీయపార్టీలకు మీడియా సంస్థలు ఉండటం ప్రమాదం. ఫేక్ న్యూస్ ప్రమోషన్ డేంజరస్ ట్రెండ్‌గా మారింది. అసలైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇస్తాం అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకుడు సుబ్బారావు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ యాక్సిడెంట్ పాలసీని పునరుద్ధరించాలన్నారు. ఇళ్లస్థలాల అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. 15 రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వస్తోందని, ఏపీలోనూ అవకాశం మేరకు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కె. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీారు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి.

# సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

● **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 28**ఆర్‌డబీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆర్‌డబీ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్‌డబీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి కాటారం పరిధిలో జరుగుతున్న రొడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లింగాపూర్ రొడ్డు సంబంధించి విస్తరణ పనులు, మీడియన్, పైప లైన్ పనులు చేయాలని అన్నారు. రొడ్డు విస్తరణ పనులు సంబంధించి విద్యుత్ పోల్స్ తరలింపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి లో నిర్మించిన ఆర్‌డబీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, సంబంధిత వివరాలను ఎంబీ రికార్డులలో నమోదు చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మానేరు నది పై చేపట్టిన బ్రిడ్జి టెండర్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లు నిర్మించే సమయంలో త్రాగు నీటి పైప్ లైన్ పనులకు డ్యామేజి జరుగకుండా చూడాలని అన్నారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కునారం ఆర్‌ఓబి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి చేశామని, అక్కడ ఇండ్ల, ఇతర నిర్మాణాల కూల్చివేత పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన అనుమతులు త్వరగా సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ లో స్వచ్ఛభారత్

● **వన మహోత్సవం గురించి డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.**



**ప్రజవాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి :28** :పెద్దపల్లి పట్టణము గాయిత్రి విద్యానికేతన్ లో శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే అవగాహన సదస్సు గాయత్రి విద్యా నికేతన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కే సత్యనారాయణ ( అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్), ఎస్ రాఘవులు ( డిస్టిక్ స్వచ్ఛభారత్ డైరెక్టర్ ) విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం మరియు వనమహోత్సవం (హరిత హారం) గురించి అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ద్వారా పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, అలాగే వనమహోత్సవం (హరిత హారం) ద్వారా చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం మరియు చెట్లను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి గారు, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● **టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు**






**మన ప్రజావాణి /పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 29:**మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పేరంటాల చెరువు వద్ద టీజీ ఎస్పీఎఫ్ బీటిపిఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ తెలంగాణ--క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని, పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఒకచోట చేర్చి సరైన విధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లో కలవడం వల్ల ఆ నీటిని తాగే జీవులు అనారోగ్యానికి గురవుతున్నాయని, భూసారం కూడా దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామం, మండలం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ప్రాంత దినదిన అభివృద్ధి కోసం గ్రామస్తులు, అధికారులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, చందు, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రమేష్ ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు సిబ్బంది, వార్డ్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో మహేష్ ఐస్ క్రీం..

● **విన్నుతా రకాల ఐస్క్రీమ్ ల తయారీ.**
● **పలు శుభాకార్యాలకు ప్రత్యేకంగా తయారీ, ఉచిత రవాణా.**




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రుచికరమైన ఆరోగ్యకరమైన ఐస్ క్రీమ్స్‌ను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ ఏజెన్సీ ప్రారంభించినట్లు ఐస్ క్రీమ్ నిర్వాహకులు నల్ల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ న్యాణ్యమైన ఐస్ క్రీమ్స్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఏజెన్సీ ప్రత్యేకతగా హోల్‌సేల్ రిటైల్ విధానంలో అందుబాటులో ఉండే ఈ ఐస్ క్రీమ్స్‌ను వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తక్కువ ధరలకు అందిస్తామని తెలిపారు. పార్టీలు, ఫంక్షన్లు, వివాహాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలకు కూడా ఐస్ క్రీమ్స్‌ను సరఫరా చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఒక బాక్స్ కొనుగోలు చేస్తే ఇంటి వద్దకే డెలివరీ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మామిడి, స్ట్రాబెర్రీ, పిస్తా, బట్టర్‌స్కాచ్, చాక్లెట్ వంటి పలు రుచుల్లో ఐస్ క్రీమ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆర్డర్ల కోసం 24/7 సేవలు అందుబాటులో ఉండగా, ఆసక్తి గల వారు 9440582451 నంబర్‌ను సంప్రదించవచ్చు.

ప్రత్యేకతలు :–మామిడి, స్ట్రాబేర్రి, పిస్తా, బాటర్ స్కాచ్,అమెరికాన్ డ్రై ఫ్రూట్స్, హానిమున్ డి లైట్, కరిమిల్ నట్స్ అందుబాటులో లభించును.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **కలెక్టరేట్ ముట్టడికి సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ పిలుపు.**
- **ఈనెల 30న భారీగా కలెక్టరేట్ ముట్టడి.**
- **ఎంఈఓకు వినతిపత్రం సమర్పించిన సిఐటియు నాయకులు.**
- **పెండింగ్ బిల్లులు, వేతనాల పెంపు సహా పలు డిమాండ్లు.**



**తిరుమలాయపాలెం,ప్రజావాణి,మార్చి 28:**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఈనెల 30న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల విద్యాశాఖ అధికారికి (ఎంఈఓ) సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా నెలకు రూ.10,000 వేతనం కల్పించాలని, నిత్యావసర సరుకులను ప్రభుత్వం ద్వారా సరఫరా చేయాలని, ఏకరూప దుస్తులు అందించాలని కోరారు. అలాగే ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వశిపొంగ వీరన్న మాట్లాడుతూ, 30వ తేదీన జరిగే ధర్నాకు మండలం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ప్రభుత్వం హామీలు నెరవేర్చకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల నాయకురాలు పద్మ, చుంచు ఉపేంద్ర, భాగ్యమ్మ, ఉప్పలమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం--సీఎస్పీ మార్గంలో కిలోమీటర్ల మేర వాహనాల నిలువు



**ప్రజావాణి / మణుగూరుఫిబ్రవరి 29:**మణుగూరు మండలంలో శనివారం మధ్యాహ్నం గంటలకు విజయనగరం నుంచి సీఎస్పీ వరకు లారీల రద్దీతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా గనుల ప్రాంతానికి సంబంధించిన భారీ లారీలు ఒకేసారి రాకపోకలు సాగించడంతో రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఈ ట్రాఫిక్‌లో కార్లు, బైకులు, ఆటోలు గంటల తరబడి ఇరుక్కుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పనుల కోసం వెళ్తున్న వారు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. స్థానికులు, వాహనదారులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ముఖ్యంగా లారీల రాకపోకలను సమయపాలనతో నియంత్రించడం వంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారుద

# వివిఎస్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.



**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి మార్చి 28**గోదావరిఖని మల్లికార్జున్ ప్రాంతానికి చెందిన మెకానిక్ జాఫర్ గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తన కాలు విరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జాఫర్ కుటుంబానికి వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ లు గడవేన సునీత,డా. సదానందం సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ..సమస్య ఎక్కడ ఉంటుందో తమ వెలుగు సంస్థ తమ వంతుగా సహాయం అందిస్తూ రావడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని మల్లికార్జున్ నగర్ చెందిన టూ వీలర్ మెకానిక్ జాఫర్ 20 సంవత్సరాలుగా మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ రావడం జరిగిందని,గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన కాలుకు విరిగిపోయి నడవలేని పరిస్థితిలో ఉండి మంచానికే అంకితం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, వైద్య ఖర్చులకోసం డబ్బులు పెట్టుకునే స్తోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తెలుసుకొని జాఫర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా తమ సంస్థ ఆర్గనైజర్ ల సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే జాఫర్ వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు ఉరకొండ రజిత,జాఫర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు..

● **వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా మార్చ్28:** శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్,ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి,చీఫ్ సూపరింటెండెంట్ రాజు,సిట్టింగ్ స్క్వాడ్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కృష్ణాపురం గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...

● **పట్టు వస్త్రాలు సమర్పించిన అచ్చిరెడ్డి దంపతులు.**
● **శ్రీరామచంద్రమూర్తిని ఊరేగించిన గ్రామస్తులు.**







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతిసారి మార్చి 28**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కృష్ణపురం , పెంచికల్ పహాడ్ గ్రామాల నడుమ ఉన్న శ్రీ సోమనాధేశ్వర , భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రోజు సీతారాముల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. సీతా రామచంద్ర మూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించిన గ్రామ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ మౌనిక , అచ్చిరెడ్డి వసంత. కళ్యాణ తంతు వేడుకలో చైతన్య మహేందర్ రెడ్డి , కొమురవెల్లి స్వప్న నరేందర్ రెడ్డి , వారాల సిరి సంతోష్ రెడ్డి , పన్నాల సునీల్ రెడ్డి , ఉప సర్పంచ్ సిలివేరు నర్సింగ్ రావు , యాదగిరిల , వార్డు సభ్యులు , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలను శ్రీరామ నవమి ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఐదు జంటల దంపతులు కూర్చొని స్వామి వారి కళ్యాణ మహోత్సవను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణి వీక్షించిన గ్రామస్తులు పెద్దలు ఆనంద పరవశు లైనారు. అనంతరం రాత్రి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన గ్రామస్తులకు ఆలయ కమిటీ సభ్యులు నేతృత్వంలో సుమారు 500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సీతారాములను మేల తాళాల మంగళ వాయిద్యాలు నడుమ ఊరంతా ఊరేగిస్తూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తి పాటలు , భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులను పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని క్రాంతి , సిలివేరు ప్రవీణ్ , సిలువేరు భూములు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలస్ లో హోరా హోరీగా కుస్తీ పోటీలు...

- గ్రామ పెద్దల అనిత షింగ్ సమక్షంలో..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 28:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలస్ గ్రామంలో శ్రీ రామనవమి రథోత్సవం సందర్భంగా ప్రతి ఏటా కుస్తీ పోటీలను నిర్వహిస్తామని అన్నారు... ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అనిత షింగ్ మాట్లాడుతూ.... శ్రీ రామ నావమి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహించడం నిర్వహిస్తున్నామని మొదటి కుస్తీ ట100ఊ వంద రూపాయల నుండి చివరి కుస్తీ ట2500ఊ రెండు వేల ఐదు వందలు రూపాయలు వరకు నిర్వహిస్తామని అన్నారు.. అలాగే కుస్తీ లు పోటీలో మల్ల యోధులు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్న మల్ల యోధులు తరలివచ్చారని అన్నారు... హోరా హోరిగా కుస్తీ పోటీలు నడిచాయి..కుస్తీ పోటీల్లో గెలుపు పొందిన వారికి బహుమతులు అందజేస్తామని అన్నారు.. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. సర్పంచ్ విద్యా బలరాం, మాజీ సర్పంచ్ హనుమాన్లు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాకాంత్ దేశాయ్, ఉప సర్పంచ్ పూజారి గణేష్, హనుమ గౌడ్, రాములు, గంగారెడ్డి,వెంకటేష్, రాజేష్, తదితరులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

# కొప్పోల్ లో ఘనంగా సీతా రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం...

- శ్రీ రామనవమి మరుసటి రోజు కళ్యాణం జరపడం ఇక్కడి ప్రత్యేకత...
- రామ నామస్మరణతో మార్మోగిన ఊరు వాడ...
- భక్తి శ్రద్దలతో రాములోరి కళ్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు...




**నాగార్జున సాగర్//ప్రజావాణి//మార్చి 28**నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీ రామనవమి మరుసటి రోజు కళ్యాణాన్ని జరపడం ఇక్కడి ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామం మొత్తం రామ నామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం ఎదుర్కొల్లా కార్యక్రమంతో మొదలైన రాములోరి కల్యాణ ఉత్సవం కన్నుల పండువగా జరిపారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.గ్రామస్తులు కుటుంబ సమేతంగా హాజరై భక్తి శ్రద్దలతో కళ్యాణంలో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు పట్టి, పురుషులు రామనామ జపంతో పాల్గొనగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ వేడుకలతో కొప్పోల్ గ్రామం పండుగ వాతావరణంలోమునిగిపోయింది.గ్రామంలో ఐక్యత,ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఈ మహోత్సవం నిలిచిందని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# ఎమ్ పి టి సి నిధులతో త్రాగు నీటి కొరతకు పరిష్కారం



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 28** :పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కరకగూడెం పంచాయతీ పరిధిలోని గొమ్ము అయ్యవారి గూడెం భైరవ పట్నం గ్రామాల్లో మడకం నాగరాణి పూర్ణ సర్పంచ్ నూప వెంకన్న బాబు ఆధ్వర్యంలో నీటి కొరతకు పరిష్కారం కోసం చేతి పంపులు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ధన్నూరి రామ్ సాగర్ అరవా శ్రీదేవి గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు దన్నూరి శ్రీనివాసరావు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కరక సాంబు కర్నాటి శ్రీనివాసరావు భైరవ పట్నం గ్రామస్థులు పాల్గొన్నారు

# సదరం క్యాంపుపై సెర్ప్ సిఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28:**సదరం క్యాంపుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ఫ్ సి ఈ ఓ దివ్య శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సదరం పెండింగ్ కేసులు లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని , అలాగే యుడిఐడి దరఖాస్తులపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సదరం సేవలను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలి. యుడిఐడి దరఖాస్తులు వచ్చిన వెంటనే సదరంలో నమోదు చేయాలన్నారు. కొత్త దరఖాస్తులపై సమయానికి వికలాంగత సర్టిఫికేట్లు జారీ చేయాలి. రెన్యువల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారం కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలి. యుడిఐడి కార్డులను లబ్ధి దారులకు పంపిణీ చేసి , సంబంధిత డేటాను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. డిజిటైజేషన్ , సరెండర్ , పోగొట్టుకున్న కార్డుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. ఎన్ హెచ్ సి , పిడబ్ల్యుడి , ఎస్ హెచ్ జి సభ్యులలో యుడిఐడి కార్డులు లేనివారికి వెంటనే జారీ చేయాలి.ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెలకు సంబంధించిన సదరం స్లాట్లు ఇప్పటికే విడుదల య్యాయని తెలిపారు. లబ్ధిదారులు క్యాంపులకు సకాలంలో హాజరు కావడానికి వారికి ఫోన్ కాల్ ద్వారా ముందస్తుగా సమాచార మివ్వాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో డా. కిరణ్ (ఆర్ఎంఓ ప్రభుత్వ ఆసుపత్రి భువనగిరి),సుమన్ (ఏపిఓ పెన్షన్) ,సదరం సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్‌లో చేరండి


- మీ సేవతో సమాజంలో మార్పు తీసుకురండి
- క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మార్చి 28**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో,సెంటినరీ కాలనీ పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహిస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న లయన్స్ క్లబ్,సమాజ సేవలో భాగస్వాములు కావాలనుకునే వారికి ఒక మంచి అవకాశాన్ని అందిస్తోంది. లయన్స్ క్లబ్ సభ్యత్వం ద్వారా వ్యక్తికి సేవ చేసే అవకాశం మాత్రమే కాకుండా,వ్యక్తిత్వ వికాసానికి కూడా విస్తృత అవకాశాలు లభిస్తాయి.పేదల సంక్షేమం, కంటి శిబిరాలు,ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు ఆర్థిక సహాయం,పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాల్లో సభ్యులు చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సభ్యత్వం ద్వారా సమాజానికి నేరుగా సేవ చేసే అవకాశం,నాయకత్వ లక్షణాల అభివృద్ధి,కొత్త పరిచయాలు, స్నేహబంధాల ఏర్పాటుతో పాటు, సమాజంలో గౌరవం,గుర్తింపు లభిస్తాయి.సేవ ద్వారా మనసుకు అపారమైన సంతృప్తి కూడా పొందవచ్చు.లయన్స్ క్లబ్‌లో చేరడం అనేది కేవలం ఒక సభ్యత్వం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే ఒక బాధ్యత,ఒక గౌరవంగా భావించాలి.సమాజానికి సేవ చేయాలనే సంకల్పం ఉన్న యువత,ఉద్యోగులు, వ్యాపారవేత్తలు,సింగరేణి ఉద్యోగస్తులు ముందుకు వచ్చి లయన్స్ క్లబ్ సభ్యత్వం తీసుకోవాలని క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ కోరడం జరిగింది.సభ్యత్వం కోసం మా క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి 9849655990 కి సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలుపడం జరిగింది.

# దళారులు ధగ...ప్రకృతి పగ తో ఇబ్బందుల్లో జేడీ రైతులు

- జీడి పంటపై ప్రకృతి పగ పట్టింది..
- ఉగాదికి పంట రావాల్సి ఉన్న అందక అవేదన లో జీడి రైతులు..





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఉద్దాన ప్రాంతానికి ప్రధాన ఆధారమైన జీడి పంట పండించే రైతులకు మద్యదళారులు ధగా తో పాటు ప్రకృతి పగ పట్టడం తో ఉద్దాన జీడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..నిజానికి ప్రతి ఏటా డిసెంబర్ నుంచి పూత పూసి ఉగాది పండుగ కు పంట రైతుల చేతికి వచ్చింది. కానీ ఈ ఏడాది ఉగాది పండుగ దాటి పోయిన జీడి పిక్కలు పంట రావడం లేదు.ఒకవైపు ప్రకృతి పగ వల్ల జీడి పూతపిందె దశలోనే ఉండి రైతులకు నిరాశే మిగిలిందని వారు అవేదన వ్యక్తము చేస్తున్నారు. పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాలతో పాటు ఇతర ఉద్దాన ప్రాంత ప్రజలు పండిస్తున్న జీడి పంటకు ఈ ఏడాది గడ్డు కాలము దాపురించిందని చెప్పక తప్పదు.. అప్పులు చేసి వ్యవసాయము చేసిన జీడి రైతులకు పంట చేతికి వచ్చే సమయము వచ్చిన పంట రాక పోవడము తో రైతులు విచారము వ్యక్తము చేస్తున్నారు.

ఉద్యాన వన శాఖ నిర్లక్ష్యము

జీడి పంటపై కొత్తగా వస్తున్న వ్యాధులు పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సిన ఉద్యానవన శాఖ తుతూ మంత్రపు సమావేశాలతో మామ అనిపిస్తున్న నేను రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఉద్దానం జీడి రైతులు కోరుతున్నారు..

జీడి పంటకు వచ్చిన వ్యాధులకు రైతులకు తగిన సూచనలు ఉద్యాశాఖ అధికారులు ఇవ్వక పోవడము వల్ల జీడి పంటను తాము కాపాడుకోలేక పోయామని రైతులు విచారము వ్యక్తము చేస్తున్నారు.. అప్పులు చేసి వ్యవసాయము చేసిన తమను ఆదుకోవాలని ఉద్దానం జీడి రైతులు కోరుతున్నారు..

# మా భూములను కాపాడండి కలెక్టర్ సారు

- కల్లాపూర్, రాపోల్ భూ బాధితులు



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చ్28:**ఇటీవల వెలువడిన ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మా భూములను తీసుకుంటుంది అని,వికారాబాద్ జిల్లా కలెక్టర్ గారితో ఆవేదన వ్యక్తం చేసిన కల్లాపూర్,రాపోల్ గ్రామ రైతులు.వెంటనే ఇండస్ట్రియల్ పార్క్ నీ నిలిపివేసి మా జీవితాలను కాపాడాలని,మాకు ఉన్న ఒక్క ఆధారం ఆ భూమే అని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

# చేగుంట తై బజార్ వేలం రూపాయలు 24.05 లక్షలు



**ప్రజావాణి చేగుంట మండలం మార్చి 28**చేగుంట గ్రామ పంచాయతీ లో 2026-27 సంవత్సరానికి గాను తైబజార్ వేలంపాట హోరా హోరీగా సాగింది. చేగుంట సర్పంచ్ సంద్రగు ప్రవంతి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ వేళలో చింతల భూపాల్ అనే వ్యక్తి రూ.24,05,000కు వేలం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పంచాయతీకి రికార్డ్ స్థాయిలో ఆదాయం సమకూరిందని, ఈ నిధులతో గ్రామ అభివృద్ధి వేగ బౌద్ధమవుతుందని ప్రజల వర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రగు ప్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీక్,మహేష్, హరీఫ్,లింగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో చూపు కోల్పోయిన బాబుకి అండగా భువనగిరి ఎంపీ...

- చామల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి , దుర దృష్టవశాత్తూ కంటిచూపును కోల్పోయిన చిన్నారి ప్రియాంష్ పరిస్థితి పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడిని ఎంపీ స్వయంగా వెళ్లి పరామర్శించారు. కంటికి సంబంధించిన ప్రాథమిక చికిత్స పూర్తయిన నేపథ్యంలో , ఎంపీ ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన తక్షణమే స్పందిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో మరియు బీబీనగర్ ఎయిమ్స్ ఉన్నతాధికారులతో చరవాణి ద్వారా చర్చించారు. చిన్నారి ప్రియాంష్‌కు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా , బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా సాధ్య మైనంత మెరుగైన, అత్యాధునిక వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ ని , ఎయిమ్స్ అధికారులను ఎంపీ కోరారు. ఆడు కోవాల్సిన వయసులో ఇలాంటి ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని , బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.పుంగనూరు న్యాయవాదుల సంఘానికి విజయ్‌కుమార్ అధ్యక్షుడు

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు ఘనంగా సన్మానించిన న్యాయవాదులు

**మన ప్రజావాణి పుంగనూరు మార్చి 28:** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఉదయం ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు సజావుగా కొనసాగింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు ముగియడం విశేషంగా నిలిచింది. ఈ ఎన్నికల్లో ప్రముఖ సీనియర్ న్యాయవాది విజయ్‌కుమార్ అధ్యక్ష పదవికి పోటీ చేసి, తన సమీప ప్రత్యర్థిపై 31 ఓట్ల స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. న్యాయవాదుల మద్దతు తనపై ఉండటంతో ఆయన విజయం సాధ్యమైందని సహచరులు అభిప్రాయపడ్డారు. కార్యదర్శి పదవికి జరిగిన పోటీలో కె.వి. అరవింద్‌కుమార్ 11 ఓట్లతో విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి గురుమూర్తి 7 ఓట్లతో ఎన్నికయ్యారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వెంటనే న్యాయవాదులలో ఆనందం వెల్లివిరిసింది. ఫలితాల అనంతరం గెలుపొందిన



నాయకులను సహచర న్యాయవాదులు ఘనంగా సన్మానించి పూలమాలలతో అభినందనలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకుని ముందుకు సాగుతానని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బాలాజీ కుమార్, వెంకట ముని యాదవ్ తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన సభ్యులను సంఘ ప్రతినిధులు అభినందించారు.

# కుక్కల దాడి ఘటనపై హెచ్‌ఆర్‌సీ లో కేసు నమోదు...

- 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ న్యాయవాది వినోద్ హిందుస్తానీ ఫిర్యాదు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి చూపు కోల్పోయిన బాలుడికి 50 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని కోరుతూ హై కోర్టు న్యాయవాది వినోద్ హిందూస్థానీ రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హెచ్‌ఆర్సీ శనివారం నాడు కేసు నమోదు చేసింది. ఈ సందర్భంగా న్యాయవాది వినోద్ హిందూస్థానీ మాట్లాడుతూ పసివాడు శాశ్వతంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారని , మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని మండి పడ్డారు. విధి నిర్వహణలో విఫలమైన భువనగిరి మున్సిపల్ అధికారుల పై తక్షణమే శాఖాపరమైన , క్రిమినల్ చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారికి అవసరమైన అత్యుత్తమ వైద్యాన్ని పూర్తి ఉచితంగా ప్రభుత్వ ఖర్చుతోనే అందించాలని హెచ్‌ఆర్‌సీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిని సన్మానం చేసిన కాంగ్రెస్ సర్పంచులు.



**మంతిని. మన ప్రజావాణి.** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికైన సె గ్గం రాజేష్ ను ఈరోజు దుబ్బపల్లి చిల్లపల్లి సిరిపురం బెస్తపల్లి సర్పంచులు శాలువాకప్పి ఘనంగా సన్మానం చేశారు దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ యె రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు సిరిపురం సర్పంచ్ గోదారి లక్ష్మి మహేందర్ చిల్లపల్లి గ్రామ సర్పంచ్ గోప్ సంతోష్ బేస్తపల్లి సర్పంచ్ అరిపెల్లి శ్రీనివాస్ దుబ్బపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి మహేష్ సీనియర్ నాయకులు రామస్వామి ఉమ్మడి గ్రామపంచాయతీ సీనియర్ నాయకులు కుడుదుల రవి లు సె గ్గం రాజేష్ ను శాలువాకప్పి సన్మానం చేశారు

# కరీంనగర్ సీపీపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

- కరీంనగర్ సీపీపై అసెంబ్లీలో తీవ్ర ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- సీపీ మీద సీఐడీ విచారణ జరపాలి
- రాములవారి కల్యాణానికి భారీగా ప్రజలు హాజరైనప్పటికీ సీపీ సమీక్షా సమావేశానికి హాజరు కాకపోవడం నిర్లక్ష్యంగా పేర్కొన్నారు

**జమ్మికుంట మార్చి 28( ప్రజావాణి):** రాష్ట్ర అసెంబ్లీలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా సిపి వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కూడా ఈ అంశంపై క్లారిఫికేషన్ కోరినట్లు పేర్కొంటూ, కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తరఫున ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారుకరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ వాహనాలను ప్రైవేట్ వ్యక్తులు వినియోగిస్తున్నారని ఆరోపించారుకరీంనగర్ సీపీ ప్రైవేట్ వ్యక్తులతో కలిసి ప్రభుత్వ ఆయుధాలు ఉపయోగించి ఫైరింగ్ నిర్వహించారని తెలిపారు



ఏకే-47తో 10 రౌండ్లు, ఎస్ఎల్ఆర్‌తో 10 రౌండ్లు, పిస్తాల్ తో 10 రౌండ్లు ఇతర ఆయుధాలతో కలిపి మొత్తం 108 రౌండ్లు ఫైరింగ్ జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో బోనాలపల్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో బుల్లెట్లు పడినట్లు, బోనాలపల్లి గ్రామానికి చెందిన అమృతమ్మకు బుల్లెట్లు తగిలినట్లు ఆరోపించారుకరీంనగర్ జిల్లాలో 330 మంది హోమ్ గార్డులను ఇతర జిల్లాలకు బదిలీ చేసి, తిరిగి పోస్టింగుల కోసం లక్షల రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. 108 మంది హోమ్ గార్డుల నుంచి సుమారు రూ.1.86 లక్షలు కోట్లు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలనిడిమాండ్.చేశారుబడేకాన్ పేరుతో ఒక్కో ఎస్ హెచ్ ఓ నుంచి రూ.25,000 వసూళ్లు చేసినట్లు, స్పిన్నఫ్ బాటిళ్ల పేరుతో కూడా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారుపోలీస్ సిబ్బందికి సరెండర్ టి ఏ లు టిఏలు డిఏలు ఎరియర్స్ ఇవ్వడం లేదని, కానిస్టేబుళ్లు ఏ ఎస్ ఐ లు ఎస్ఐలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది తరఫున ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నట్లు చెప్పారుఇటీవల జరిగిన ఇల్లంతకుంట రాములవారి కల్యాణానికి భారీగా ప్రజలు హాజరైనప్పటికీ సీపీ సమీక్షా సమావేశానికి హాజరు కాకపోవడం నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని విమర్శించారుతాను చేసిన ఆరోపణలపై సీఐడీ ద్వారా పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. తన ఆరోపణలు తప్పైతే క్షమాపణ చెప్పడానికి సిద్ధమని స్పష్టం చేశారు. కరీంనగర్ సీపీపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నాచుపల్లి గ్రామంలో అలరించిన కుస్తీ పోటీలు.



**నస్రుల్లాబాద్ మార్చి 28 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో శ్రీరామనమి పురస్కరించుకొని. నాచుపల్లి గ్రామంలోని శ్రీ రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారము రోజున కుస్తీ పోటీలు నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి డప్పు చప్పుడ్ల మధ్య ర్యాలీగా వచ్చి కుస్తీ పోటీలను ప్రారంభించారు. అన్ని గ్రామాలతోపాటు మహారాష్ట్ర కర్ణాటక పలు ప్రాంతాల నుంచి మల్ల యోధులు తరలివచ్చి పోటీలో పాల్గొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తిలకరించారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న. ఈ కుస్తీ పోటీలు చూసినందుకు జనం ఎగబడ్డారు. చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు తరలిగా ఆ ప్రాంతమంతా జనసాంద్రంగా మారింది. చెట్ల ఎక్కి సైతం మరి పోటీలను వికసించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ అధ్యక్షులు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెగా వైద్య శిబిరం విజయవంతం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్స్ ఆరోగ్య వైద్య శిబిరం

**జమ్మికుంట మార్చి 28 (ప్రజావాణి):** తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరు జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు ఈరోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ మెగా వైద్య శిబిరంనకు గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరైవైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్ డాక్టర్ వరుణ హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయోగించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారుఎముకలడెంటల్ కండ్ల ప్రిడియాటిక్స్, గైనాకలజీ మరియు జనరల్ మెడిసిన్ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని, పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియ జేసినారు. ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూఎండ తీవ్రతలవల్ల ఉష్ణో గ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండితగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారుఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని తలకి టోపీ



రూమలు ధరించాలని రోజుకి మూడు నుండి ఐదు లీటర్లల మంచి నీరు త్రాగాలని ఎండలేని సమయంలో వ్యవసాయ ఉపాధి హామీ పనులు చేసుకోవాలని డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించిన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి వారి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం టి హబ్ కి పంపించడం జరిగినదిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి ఉప సర్పంచ్ సతీష్ హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ సదానందంస్పెషలిస్ట్ డాక్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ





ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ ఏఎన్ఎం లు రమకవిత హైమావతిరజితసంధ్యారాణి పంచాయతీ సెక్రటరీ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# ముదిగొండ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవి



**ముదిగొండ మార్చి 28 ప్రజావాణి:** ముదిగొండ మండల తహసీల్దార్‌గా రవి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూసుమంచి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన, బదిలీపై ముదిగొండకు విచ్చేశారు. కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవిని రెవిన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. సిబ్బంది ఆయనకు పూల మొక్క అందజేసి, సాదరంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన సునీతా ఎలిజబెత్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన రెవిన్యూ సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ తోనే కేసులు పరిష్కార మవుతాయి...

- లోక్ ఆదాలత్ లో 7 సివిల్ కేసులు.
- 2163 క్రిమినల్ కేసులు..23 పి ఎల్ సి కేసులు.
- జిల్లాలో మొత్తం 2193 కేసులు పరిష్కరించబడ్డాయి.
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజ్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని అన్ని కోర్టులలో శనివారం రోజు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రారంభించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని



కేసును పరిష్కరిస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కుటుంబ వివాదాన్ని పరిష్కరించుకున్న భార్య , భర్తలను అభినందించి మాట్లాడుతూ కోర్టులో పెండింగులో ఉన్న రాజీ పడదగిన కేసులలో పరిష్కరించుకోవడం వల్ల కక్షిధారులకు సమయం డబ్బు ఆదాతో పాటు శాంతియుత సమాజ శ్రేయస్సుకు దోహద పడిన వారి గా ఉంటారని సూచించారు. చిన్న చిన్న కారణాలతో దారి తీసిన వివాదాలను పట్టింపు లేకుండా పరిష్కరించు కోవాలని , ఇరువురు రాజీతో స్నేహపూర్వకంగా మెలగాలని అన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా , ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి మిలింద్ కాంబ్లీ , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి , రెండవ తరగతి మెజిస్ట్రేట్ జ్యోతిరావు , లోక్ అదాలత్ సభ్యులు జి. నాగేంద్రమ్మ , కె. మల్లేష్ , సి. హెచ్. ఐలయ్య , కె. గోపాల్ రావు , న్యాయవాదులు , పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు. రాజీ పడిన కక్షిదారులకు ఈ సందర్భంగా అవార్డు పత్రాలను అందజేశారు. ఈలోక్ ఆదాలత్ లో 7 సివిల్ కేసులు , 2163 క్రిమినల్ కేసులు , 23 పి ఎల్ సి కేసులు , మొత్తంగా 2193 కేసులు పరిష్కరింబడ్డాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.

# చౌడేపల్లి ఆటో ప్రమాదం అతివేగంపై ప్రయాణికుల ఆందోళన



**మన ప్రజావాణి చౌడేపల్లి మార్చి 28** అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి లో తిరుపతి నుండి పుంగనూరు ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన ఆటో ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. అతివేగంగా ప్రయాణిస్తున్న ఒక సరుకు ఆటో అదుపు తప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పింది గానీ, వాహనం తీవ్రంగా దెబ్బతిన్నది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ఆటో వేగంగా మలుపు తిరుగుతుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన జరిగింది. సంఘటన సమయంలో రహదారిపై రద్దీ తక్కువగా ఉండటంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరగకుండా తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో తిరుపతి పుంగనూరు మార్గంలో ఆటో డ్రైవర్లు అతివేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చౌడేపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేకపోవడం, ప్రమాదాలకు కారణమవుతున్నాయని వారు పేర్కొన్నారు. స్థానికులు, ప్రయాణికులు సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అతివేగంపై కట్టడి, ట్రాఫిక్ నియమాల అమలు కఠినంగా చేయడం, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, తరువాత పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# దేశవ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం చేయండి

- కడారి సునీల్ ఏ ఐ టి యు సీ



**ప్రజవాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 28:**పెద్దపల్లి జిల్లా ఏ ఐ టి యు సి జనరల్ సెక్రెటరీ కడారీ సునీల్ మ్నట్లాడుతూ కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని ఏప్రిల్ ఒకటిన దేశవ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం చేయండి.ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ. కడారి సునీల్ పిలుపు దేశవ్యాప్తంగా కార్మికులకు ఉద్యోగులకు నష్టదాయకమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లు బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ పార్లమెంట్లో బిల్లు చేసి పారిశ్రామికవేత్తలకు లాభదాయకంగా మారుస్తున్న లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అదేవిధంగా అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా బ్లాక్ డే అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంల ముందు పరిశ్రమల ముందు నిరసన కార్యక్రమాలు బ్లాక్ బ్యాడ్జిలు పెట్టి తెలియజేయాలని ఏఐటియుసి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపునిచ్చారు.

# దొంగలించబడిన సొత్తు లభ్యం: స్వామివారి మహిమగా భావించిన కార్మికులు



**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 28** అన్నమయ్య జిల్లా మదనపల్లి సమీపంలోని బసినికొండ ప్రాంతంలో నివసిస్తున్న కార్మికులకు చెందిన దొంగలించబడిన సొత్తు తిరిగి లభ్యమవడంతో వారు దీనిని దైవ మహిమగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఘటన రాజనాల బండ చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే బసినికొండకు చెందిన సుమారు 12 మంది కార్మికులు ఒకే గదిలో నివసిస్తూ చెట్లు కోసే పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి వారు ఉపయోగించే చెట్లు కోసే యంత్రం దొంగలించబడింది. ఆ యంత్రం విలువ సుమారు రూ.50,000/-గా అంచనా.దీంతో తీవ్ర ఆందోళనకు గురైన కార్మికులు శుక్రవారం ఉదయం రాజనాల బండ ఆంజనేయ స్వామి దేవస్థానానికి వెళ్లి సత్య ప్రమాణం చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం దేవస్థానంలో రసీదు తీసుకుని స్వామివారిని ప్రార్థించారు.అయితే ఆశ్చర్యకరంగా అదే రోజు సాయంత్రం దొంగలించబడిన యంత్రం వారు నివసించే గదిలోనే మళ్లీ ప్రత్యక్షమైంది. ఈ ఘటనను స్వామివారి కృపగా భావించిన కార్మికులు శనివారం ఉదయం దేవస్థానానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ విషయాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి తెలియజేసారు ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- రాజు దంపతులకు పట్టు వస్త్రాలు అందజేత.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 28**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చింతకింద రాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా విప్ రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకింద రాజుకి వారి కుటుంబ సభ్యులకు పట్టువస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఇంటిలో ఆనందంగా , ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని ఆత్మహత్యయత్నం

- కి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎన్ సందీప్ ఎన్ హెచ్ ఎం జేపీసీ స్టేట్ సెక్రటరీ డిమాండ్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**వైద్య, ఆరోగ్య శాఖలో మెదక్ జిల్లా వెల్దుర్తి పీహెచ్సి నందువిధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని అధికారుల ఒత్తిడి మరియు పనిభారాన్ని తట్టుకోలేక నిన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అందుబాటులో ఉన్న షుగర్ మాత్రలు అధిక మోతాదులో వేసుకొని ఆత్మహత్యనికి పాల్పడింది ఈ ఘటనపై ఎన్ హెచ్ ఎం జేఏసీ స్టేట్ కోఆర్డినేటర్ సెక్రెటరీ ఎన్ సందీప్ స్పందిస్తూ రజిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన మెడికల్ ఆఫీసర్ మరియు సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు వేతనాలు సరైన సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఉద్యోగులను అధికారులు మోపుతున్న పని భారంతో మరింత మానసిక వేదనకు గురి ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఎటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులంతా ఐక్యంగా ఎన్ హెచ్ ఎం జేఏసీ తో ఉంటూ ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ఉద్యోగులకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

# గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులే కీలకం..

- ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి:**గ్రామాల సమగ్ర అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామపంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో వార్డు సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..గ్రామస్థాయి పాలనలో వార్డు సభ్యులు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే ప్రజాప్రతినిధులని అన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. శిక్షణ తరగతుల్లో అందించిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, సమన్వయం ఎంతో అవసరమని ఆయన అన్నారు. గ్రామాల్లో పథకాల అమలు, శుచిత్వం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యా సౌకర్యాలు, సంక్షేమ పథకాల పంపిణీ వంటి అంశాలలో వార్డు సభ్యులు చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని వారి అవసరాలను తెలుసుకుని, ప్రభుత్వానికి చేరవేయాలని సూచించారు.అలాగే గ్రామాల్లో సమస్యలు తలెత్తినప్పుడు తక్షణమే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కారం చూపించాల్సిన బాధ్యత వార్డు సభ్యులపై ఉందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్థుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమం ద్వారా వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ చట్టాలు, విధులు, బాధ్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, నిధుల వినియోగం, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ శిక్షణ వార్డు సభ్యుల పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం ముగింపులో శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం రాత్రివేళల్లో రహస్యంగా తవ్వకాలు

- మొలంగూర్ ఖిల్లాలో గుప్తనిధుల తవ్వకాలు
- రాత్రివేళల్లో రహస్య తవ్వకాలు వెలుగులోకి
- గుంతలతో బయటపడిన గుప్తనిధుల వేట
- భద్రతా లోపం అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- ఖిల్లా పరిరక్షణకు చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్
- మొలంగూర్ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు
- నిర్లక్ష్యమే కారణంపర్యవేక్షణ లోపం పై గ్రామస్తుల ఆగ్రహం







**జమ్మికుంట మార్చి 28 (ప్రజావాణి)** మొలంగూర్ గ్రామంలోని కాకతీయ కాలానికి చెందిన ప్రాచీన ఖిల్లా వద్ద గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం రాత్రివేళల్లో రహస్యంగా తవ్వకాలు నిర్వహించిన ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో కలకలం రేగిందిగత కొన్ని రోజులుగా ఖిల్లా పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గమనించినప్పటికీ పెద్దగా అనుమానం వ్యక్తం చేయలేదుఅయితే అదే వ్యక్తులు రాత్రి వేళల్లో ఎవరికి తెలియకుండా ప్రణాళికాబద్ధంగా తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు అనుమానిస్తున్నారుశనివారం ఉదయం ఖిల్లా వద్దకు వెళ్లిన స్థానిక యువకులు పలు ప్రదేశాల్లో లోతైన గుంతలు తవ్వబడటం, మట్టిని పక్కకు కుప్పలు చేయడం గమనించారు. గుంతల తీరు పరిశీలిస్తే గుప్తనిధుల కోసం ఉద్దేశపూర్వకంగా తవ్వకాలు జరిపినట్లు తెలుస్తుండడంతో వెంటనే ఈ విషయాన్ని గ్రామ పెద్దలకు తెలియజేయడంతో ఘటనవెలుగులోకి వచ్చింది నిర్లక్ష్యమే కారణంపర్యవేక్షణ లోపం పై గ్రామస్తుల ఆగ్రహంఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడానికి ఖిల్లా వద్ద భద్రతా ఏర్పాట్లు లేకపోవడం రాత్రివేళల్లో పర్యవేక్షణ లేకపోవడమే కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుగతంలో కూడా ఖిల్లా పరిరక్షణపై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారుల నుండి స్పందన లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు చారిత్రక కట్టడంపై ఇలాంటి తవ్వకాలు నిర్మాణాన్ని దెబ్బతీయడంతో పాటు విలువైన చారిత్రక ఆధారాలను నాశనం చేసే ప్రమాదం ఉందని, గుప్తనిధులపై ఉన్న అపోహాలే కొందరిని ఇలాంటి అక్రమాలకు ప్రేరేపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారుపర్యటక కేంద్రంగాఅభివృద్ధిచేయాలిమొలంగూర్ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల నుండి తెలుస్తున్న సమాచారం ఖిల్లా వద్ద మౌలిక సదుపాయాలు భద్రతా ఏర్పాట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ జిల్లా పాలనాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# మహేంద్ర తనయా టు బహుదా నది నదులను అనుసంధానము చేస్తే

- పలాస డివిజన్ కు సాగునీరు అందుతుంది..
- ఉత్తరాంధ్ర బీసీ ఇన్ ఛార్జ్ సీపాన గణపతి



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస డివిజన్ లో రైతులకు సాగునీరు అందించేందుకు వీలుగా రైతుల సాగునీటి అవసరాల దృష్ట్యా వంశధార నదిని మహేంద్రతనయ, బహుదా నదులతో అనుసంధానం చేస్తే పలాస సబ్‌డివిజన్‌లోని లక్షల ఎకరాల భూములకు సాగునీటి సౌకర్యం లభిస్తుందని, ఈ దిశగా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. శనివారం సోంపేటలో నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, లాభసాటి పంటల వైపు రైతులను దారితీసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలను రక్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలోని బడుగు--బలహీన వర్గాలు, మేధావులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డోలా శంకర్ పై జరిగిన దాడిని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులు తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే కానీ భౌతిక దాడులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సభ్యులు స్పష్టంచేశారు. ఇచ్ఛాపురం మండలానికి సంబంధించిన పలు సమస్యలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి జిల్లా అడ్వైజర్ లోకినంది గోవిందరాజులు, పలాస సబ్‌డివిజనల్ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టా పోలయ్య అధ్యక్షత వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి విశ్వ ప్రబాకర్ రావు, పలాస సబ్‌డివిజనల్ కార్యదర్శి లోట్ల కృష్ణమూర్తి, మురళి, ఇచ్ఛాపురం మండల కన్వీనర్ సాలిన ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో కొత్తగా నియమితులైనవారిని ఈ సందర్భంగా ప్రకటించారు. వారిలో---జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్. గుణ ప్రసాద్,పలాస సబ్‌డివిజనల్ లీగల్ అడ్వైజర్‌గా ఎస్. నాగేశ్వరరావు,సోంపేట మండల కన్వీనర్‌గా కే. ప్రసాద్,కార్యదర్శిగా ఈరోతు శ్రీనివాసరావు,కోస్టల్ కన్వీనర్‌గా గోరఖ ఢిల్లీ రావు,ఉపాధ్యక్షుడిగా బదే రాజేష్,కార్యదర్శిగా సునీల్ కుమార్,సోంపేట అర్బన్ కన్వీనర్‌గా ఎస్. జానకిరావు,మహిళా వైస్ ప్రెసిడెంట్‌గా దుగాన మమత,ఇచ్ఛాపురం మహిళా కన్వీనర్‌గా సాలిన పద్మ, కార్యదర్శిగా సుమిత --- నియమించబడినట్లు డా. సీపాన గుణవతి తెలిపారు.

# గంజాయి సాగు కలకలం: యూపీ వ్యక్తి అరెస్ట్

- అగ్రహారం శివారులో గంజాయి మొక్కల స్వాధీనం: నిందితుడికి రిమాండ్
- ఎస్సై శ్రీనివాసుని అభినందించిన డీఎస్పీ ఏ. శ్రీనివాసులు



**(ప్రజావాణి):/వేములవాడ/ ఆర్సి ఇన్చార్జ్ టీ.ఎన్. స్వామి, మార్చి 28.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి అగ్రహారం శివారులో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంపై తక్షణమే స్పందించిన ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, అక్కడ సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ మరియు హోంగార్డ్ ఆనంద్‌లను డీఎస్పీ ఏ. శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆదివారం, మార్చి 29, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ



## వాసవీ కన్యకా పరమేశ్వరి,శివాలయానికి స్థలం దాత మాజీ కార్పొరేటర్ ప్రొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా

- స్థల దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన స్థానిక ప్రజలు



**మేడిపల్లి మార్చి 28 (మన ప్రజావాణి)**సుమారుగా దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి,శివాలయం నిర్మాణం కోసం మాజీ కార్పొరేటర్ ప్రొద్దుటూరి వెంకటేష్ గుప్తా శోభారాణి దంపతులు ఇచ్చిన మాట ప్రకారం వాసవీ నగర్ పార్క్ ప్రక్కన ఉన్న సుమారు 280 గజాల తమ సొంత స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం ఇస్తున్నట్లు ఆరు కాలనీల జన సమూహం కరతాలధ్వనుల మధ్య ఘనంగా ప్రకటించి ఆ దైవ కార్యక్రమానికి నాంది పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా కాలనీవాసులు ఐక్యమత్యంగా ఉండి దైవ భక్తితో,సేవాభావంతో ఆలయ నిర్మాణంలో భాగస్వామ్య కావాలని పిలుపునిచ్చారు.ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వాసవీ నగర్, మల్లయ్య నగర్ అనుశ్రీ నగర్,సాయి అనుశ్రీ నగర్, (సాయి లక్ష్మి నగర్ )గాయత్రి హిల్స్,సప్తగిరి హిల్స్ తదితర కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనే ఆలయ నిర్మాణంలో పాల్గొంటామని హామీ ఇస్తూ అత్యంత గొప్ప మనసుతో ఆలయ నిర్మాణం కోసం ఎంతో విలువైన స్థలాన్ని దానం చేసిన స్థల దాతలు ప్రొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## జన గణన 2027 ను పారదర్శకంగా నిర్వహించాలి...

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28:**జన గణన 2027 ను పారదర్శకంగా , సమగ్రంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శని వారం రోజు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జనగణన–2027 ఫేజ్--1 గృహాల గణనకు సంబంధించి క్షేత్రస్థాయి శిక్షకుల (ఫీల్డ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే 11 నుండి ప్రారంభమయ్యే గృహాల గణనలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణను సమగ్రంగా , నాణ్యంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి వెంకటరమణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది చల్ల కోటయ్యకు "ఉగాది పురస్కారం - 2026"




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 28):** సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న నడిగూడెం మండలం, రత్నవరం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది చల్లా కోటయ్యకు ప్రతిష్టాత్మక "పొదిల ఫౌండేషన్ ఉగాది పురస్కారం – 2026" లభించింది. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు, ఆయనకు ఈ అవార్డును అందజేశారు. న్యాయవాదిగా తన వృత్తిని కొనసాగిస్తూనే, సామాజిక అంశాల పట్ల కోటయ్య చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. తన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేసిన పొదిల ఫౌండేషన్ వారికి చల్లా కోటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ముమ్మరంగా డ్రైనేజీల శుభ్రత

- ఆరోగ్యకరమైన గ్రామాలే లక్ష్యం సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి.



**చెన్నారావుపేట మార్చి 28 (ప్రజావాణి)**మండల కేంద్రమైన చెన్నారావుపేట గ్రామంలో పారిశుధ్య మెరుగుదలే ధ్యేయంగా సైడ్ డ్రైనేజీల శుభ్రత కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో కలిసి డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.వ్యాధుల నివారణకే ప్రాధాన్యం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తుగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రధాన కాలువలతో పాటు అంతర్గత డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దుర్వాసన అంటువ్యాధుల నుండి ప్రజలను రక్షించవచ్చని పేర్కొన్నారు. చెన్నారావుపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ప్రజల భాగస్వామ్యం అవసరంగ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా పంచాయతీ ట్రాక్టర్లకే అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే పారిశుధ్య నిర్వహణ సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హంస విజయరామ రాజు, మండల నాయకులు మహేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు రాజిత సతీష్,రాధిక రాజు, అజ్మీర భారతి రాజు, కంకల అశ్విని రాజు, ఎల్ల గౌడ్, భావాని సురేందర్,అశోక్, శ్రీకాంత్, వంశీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బారి నుండి ప్రజలను రక్షించాలి...

- కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిపై దృష్టి సారించాలి.
- అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలి.
- కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి.
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 28**వీధి కుక్కల దాడులను నివారించి , ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం రోజు కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ కమిషనర్లు , పశుసంవర్ధక శాఖ సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి , వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల్లో కుక్కలను బంధించడం,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే రేబిస్ వ్యాది ని నివారించేందుకు వీధి కుక్కలను గుర్తించి , వాటికి యాంటీ రేబిస్ టీకాలు వేయాలని స్పష్టం చేశారు. అలాగే కుక్కల జనాభా ను నియంత్రించేందుకు పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్ (జనన నియంత్రణ) ఆపరేషన్లు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు , ఆసుపత్రులు , ఆర్టీసీ బస్టాండ్‌లు వంటి ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో ఉన్న కుక్కలను వెంటనే నియంత్రించాలని పేర్కొన్నారు. స్టెరిలైజేషన్ అనంతరం కుక్కలను తగిన షెల్టర్లలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై వీధి కుక్కలు మరియు ఇతర జంతువులు సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,వాటిని నివారించేందుకు ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సి పాలిటీలు , గ్రామపంచాయ తీల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాలలు , ఆసుపత్రుల వద్ద కుక్కలను గుర్తించి , వాటికి స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టాలని తెలిపారు. స్టెరిలైజేషన్ , రేబిస్ టీకా డ్రైవ్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశు సమర్థక శాఖ వైద్యులు , మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్య వేక్షించాలి అన్నారు. అదేవిధంగా చెత్త నిర్వహణ సక్రమంగా లేక పోవడం వల్ల వీధి కుక్కల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో వీధి కుక్కలను గుర్తించి వాటికి స్టెరిలైజేషన్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా ఎక్కువ ఉండే చోట క్రమం తప్ప కుండా డ్రైవ్ నిర్వహించి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాలన్నారు. అలాగే కుక్కలు రోడ్లపై తిరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై తిరిగే జంతువులను , కుక్కలను తరచూ పెట్రోలింగ్ చేస్తూ గుర్తించి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత , పశు సంవర్ధక శాఖ అధికారి జానయ్య , జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ , మున్సిపల్ కమిషనర్లు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొత్త బస్సులు అదనపు రూట్లు బస్ స్టేషన్ల అభివృద్ధి డిపోల ఏర్పాటుపై

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- కొత్త బస్సులు రూట్లు మౌలిక సదుపాయాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఎమ్మెల్యేల డిమాండ్లు
- ఆర్టీసీ సమస్యలపై మూడో రోజు సమీక్ష





**జమ్మికుంట మార్చి 28 (ప్రజావాణి):**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సేవల మెరుగుదలకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహిస్తున్న ముఖాముఖి సమావేశాలు మూడో రోజుకు చేరుకున్నాయి ఆదిలాబాద్ కరీంనగర్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొని తమ నియోజకవర్గాల సమస్యలను వివరించారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కొత్త బస్సులు అదనపు రూట్లు బస్ స్టేషన్ల అభివృద్ధిడిపోల ఏర్పాటుపై ఎమ్మెల్యేలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించాలనికోరారు చెన్నూరు, సింగరేణి ప్రాంతాల్లో కార్మికులకు సౌకర్యంగా ఉండేలా పాత రూట్లతో పాటు కొత్త రూట్లలో బస్సులు నడపాలని సూచనలు వచ్చాయి. కోరుట్ల, మెట్పల్లి బస్ స్టేషన్ల అభివృద్ధి హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసులు నిలిపివేసిన ట్రిప్పుల పునరుద్ధరణపై ఎమ్మెల్యేలు ప్రస్తావించారు వేములవాడకు అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ పెంచాలని పలు మండలాలకు కొత్త రూట్లు కల్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు హుజురాబాద్ పెద్దపల్లి రామగుండం ప్రాంతాల్లో డిపోలు మినీ బస్ స్టేషన్లు, అదనపు బస్సుల అవసరాన్ని ఎమ్మెల్యేలు వివరించారు గోదావరిఖని కమలాపూర్ ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాల నిర్మాణం ప్రతిపాదించారు. విద్యార్థుల కోసం పాఠశాల సమయాల్లో అదనపు బస్సులు నడపాలని కోరారు.ఆదిలాబాద్ జిల్లాలో పల్లెవెలుగు బస్సులు పెంపు, పాత బస్ స్టేషన్ల అభివృద్ధి, మారుమూల గ్రామాలకు రూట్లు కల్పనపై డిమాండ్లు వచ్చాయి. బాసర పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని బస్ స్టేషన్ ఆధునీకరణ అవసరాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు సిర్పూర్ భైంసా ఉట్నూరు ప్రాంతాల్లో సేవలు విస్తరించాలని సూచించారు ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేట దమ్మపేట పినపాక మణుగూరు ప్రాంతాల్లో బస్సుల సంఖ్య పెంపు శిథిలావస్థలో ఉన్న బస్ స్టేషన్ల పునర్నిర్మాణంపై ఎమ్మెల్యేలు దృష్టి ఆకర్షించారు. సరిహద్దు నియోజకవర్గాలకు అదనపు సర్వీసులు అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూమూడు రోజులుగా ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఆర్టీసీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు బస్ స్టేషన్లలో టాయిలెట్స్, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారుకొత్త బస్సులను అవసరాల మేరకు కేటాయిస్తామనిరాష్ట్రవ్యాప్తంగా కొత్త రూట్ల కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ప్రజా ప్రతినిధులతో ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో పలు జిల్లాల ఎమ్మెల్యేలు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# కాలుష్యము కోరల్లో పలాస జంట పట్టణాలు?

- నిబంధనలు అమలు చేయడము లేదు
- మారుతీ నగర్ లో జీడి కాలుష్యము వల్ల ప్రజలను పట్టి పీడిస్తున్న రోగాలు
- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు..
- తనిఖీలకు వచ్చిన కాలుష్య నియంత్రణ అధికారులకు చుక్కలు చూపించిన జీడి పరిశ్రమ దారులు..









**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మున్సిపాలిటీ పరిధిలోనీ జంట పట్టణాల్లో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్య ము వల్ల ఇక్కడ ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు.ముఖ్యంగా 18 వ వార్డు మారుతి నగర్ లో ఉన్న జీడి పరిశ్రమలు నిబంధనలు అమలు చేయడము లేదని అక్కడ ప్రజలు గతములో అధికారులకు పిర్యాదు చేశారు.ఆ పిర్యాదు స్పందించి ఆనాటి మున్సిపాలిటీ కమీషనర్ మారుతీ నగర్ లో నీ జీడి పరిశ్రమలను తనిఖీలు చేశారు.

.నిబంధనలు అమలు చేయక పోతే చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు.ఆయన బదిలీ అయ్యారు .కొత్తగా వచ్చిన కమీషనర్ శ్రీనివాస్ ఇక్కడ కాలుస్యమ పై చర్యలు తీసుకోవడం లేదని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఎలాంటి అనుమతులు లేకుండా ఇక్కడ ప్రజలు మధ్య జీడి పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని ఆరోపణలు ఉన్నాయి.. ఇక్కడ ప్రజలు బాధ పడుతున్న కాలుష్య ము పై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పిర్యాదు చేశారు..దీనికి సంబంధించి జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు శనివారము పలాస వచ్చారని తెలిసింది.అయితే సమాచారము ముందు గా తెలుసుకొని జీడి పరిశ్రమలను మూసి వేసారు.పరిశ్రమలకు వేసిన తాళాలను చూసే అధికారులు వంటిల్లు నాకు తెలిసింది... జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జంట పట్టణాల్లో కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గూడెం గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన



**బెజ్జంకి, మార్చి 28(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సుమారు 10 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం తో పాటు గ్రామ అభివృద్ధిలో, రోడ్లే కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు అవసరమున్న చోట మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ తో మాట్లాడి ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల కింద నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, గూడెం గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్, ఉప సర్పంచ్ యాలాల పరుశురాములు, కార్యదర్శి మెరుగు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనాల ఐలయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బోనాల రమేష్, బోనాల లక్ష్మి, మంకాల సుగుణ, నూనె రవి,శ్రీనాథ్ రెడ్డి, బుచ్చయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి కూరగాయల మార్కెట్ వేలం 1,21,000...

- కైవసం చేసుకున్న సందవేణి కనకయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 2026--27 సంవత్సరానికి గాను ప్రతి సోమవారం ఉదయం నిర్వహించే కూరగాయల మార్కెట్ వేలాన్ని గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ సమక్షంలో శనివారం నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం ఎనిమిది మంది పోటీపడగా, చిగురుమామిడి గ్రామానికి చెందిన సందవేణి వెంకటయ్య రూ. 1,21,000కు మార్కెట్ వేలాన్ని కైవసం చేసుకున్నారు.గత సంవత్సరం రూ. 89,100 పలకగా, ఈ సంవత్సరం ఆదాయం గణనీయంగా పెరగడం విశేషం.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి, రాజు యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, పోతారవేణి అనిల్, నాగెల్లి హరీష్, రాకం అనిల్ కుమార్, రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య తదితరులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి గ్రామంలో రూ.23 లక్షల సీసీ రోడ్ పనులకు శుభారంభం



**కోహెడ,మార్చి28 (ప్రజావాణి ):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ పనులకు ఘనంగా శుభారంభం జరిగింది. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేసిన ఈ పనులను కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు , గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 23 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ సీసీ రోడ్ పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు.గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీట్ బెల్ట్ ధరించండి... ప్రాణ రక్షణలో కీలకం: సీపీ అంబర్ కిషోర్ ఝా





**ప్రజావాణి // గోదావరిఖని రామగుండం:** రోడ్డు ప్రమాదాల నివారణకు రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్--ఫేజ్ III' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ చిన్న దూరమైనా, పెద్ద దూరమైనా కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. సీట్ బెల్ట్ వినియోగం వల్ల ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ ఎం.రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా మాసోత్సవాలు



**కుప్పం మార్చి 28 ప్రజావాణి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాసోత్సవంలో భాగంగా మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే, కుప్పం డిగ్రీ కళాశాలలో మహిళా సాంస్కృతిక పాటల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప ఆధ్వర్యంలో మహిళాభ్యుదయ గేయాలను ఆలపించి విద్యార్థులను ఉత్తేజ పరచడం జరిగింది. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత మరియు సమాజంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం మహిళలకు సంబంధించి సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళను చైతన్య పరుస్తూ వారి స్ఫూర్తిదాయక జీవిత గాథలను గూర్చి తెలియజేశారు. అనంతరం మహిళ అధ్యాపకులను మన సంస్కృతి కళా సంస్సచే ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. చంద్రబాబు, పద్మావతి దేవి, డాక్టర్ అపర్ణాదేవి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో

- వృత్తి విద్యా కార్యక్రమానికి విశేష స్పందన





**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి28:** స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో, ఎస్.సి.సి.ఎల్. సి.ఎస్.ఆర్. కార్యక్రమం లో భాగంగా మందమర్రి ఏరియాలో నిర్వహించిన కాస్మోటాలజీ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న 31 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ విధమైన వృత్తి విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ కోర్సును ఉపయోగించుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, ఆర్థికంగా ఎదగాలని అభ్యర్థులకు సూచించారు. ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులను నేర్చుకొని యువత తమతోపాటు ఇతరుల అభివృద్ధికి కూడా తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, జిఎంవిటిసి అడిషనల్ మేనేజర్ టి. శ్రీధర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ కుమార్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి, ఇన్స్ట్రక్టర్ డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి లేకుంటే ప్రాణ త్యాగానికి సిద్ధం

- హుజురాబాద్ లో భారీ సంఖ్య లో నిరాహార దీక్షా ధర్నా శిబిరంలో పాల్గొన్న అధిక సంఖ్యలో మహిళలు
- రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడుపోలాడి రామారావు





**జమ్మికుంట మార్చి 28 (ప్రజావాణి):** హుజురాబాద్ ప్రాంత సిర్సపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో ప్రజాభి ప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని రైతు ప్రజాసంఘాల జేపీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు అలా కాకుండా ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపడితే ప్రాణ త్యాగానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. శనివారం డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు విరమించాలని నిరసిస్తూ హుజురాబాద్ లో భారీ సంఖ్య లో దీక్షా ధర్నా శిబిరంలో పాల్గొన్న మహిళలల కు మద్దతుగా పోలాడి రామారావు పాల్గొని ప్రసంగించారు , హుజురాబాద్ మున్సిపల్ ప్రాంత ఇప్పల్ నర్సింగాపూర్ లో రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి తో కలిసి నాయకుల తో నిర్వహించిన సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడారు. గుట్టు చప్పుడు కాకుండా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలనే పాలకుల వైఖరి పై గత వారం రోజులుగా నిరసనలు మిన్నంటుతుంటే ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని రామారావు మండి పడ్డారు ఈ ప్రాజెక్టు వలన వాతావరణంలో ఎన్నటికీ నశించని విషపదార్థాలు వెలువడి పాడి పంటల దిగుబడి తగ్గిఅన్న దాతలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజలకు పశువులకు క్యాన్సర్ శోకుతుందని మనిషి ఊపిరి తిత్తులు దెబ్బతినడం తో పాటు గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమస్యలు తలెత్తుతాయని తల్లి పాలు ఆవు పాలు, కూడా విశమైనీరు కలుషితమై భవిష్యత్ తరాలు వలస పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాద్ ప్రాంతమే కాకుండా సమీప 4 జిల్లాల వరకు దీని ప్రభావంఉంటుందనితెలిపారుఅధికారులు పాలకులు మభ్య పెట్టే ప్రయత్నాలు మానుకొని ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా చేపట్టే ఇట్టి డంపింగ్ యార్డు పనులను తక్షణమే నిలిపివేసి జనావాసాలకు దూరంగా తరలించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి , దండ వెంకట రమణారెడ్డి, బండి సమ్మయ్య, బండి శంకర్ గూడూరి చైతన్య రెడ్డి, తులసీ లక్ష్మణ్ కుమార్ దాస్,వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# ఆళ్లపల్లి మండల కేంద్రంలో కన్నుల పండుగగా సాగిన రంజాన్ క్రికెట్ టోర్నమెంట్

- క్రీడలు మానసికొల్లాసానికి శరీర దారుడ్యానికి దోహదపడతాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా





**మన ప్రజావాణి/ పినపాక నియోజకవర్గం, ఫిబ్రవరి 29:** ఆళ్లపల్లి మండలం క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి దోహదపడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.సాబీర్ పాషా అన్నారు. మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ప్రథమ విజేతగా బెంగాల్ టైగర్స్ (తౌహిద్) 20,000/-రూపాయలు ప్లస్ ట్రోఫీ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా గారు స్పాన్సర్ చేశారు .అలాగే ద్వితీయ బహుమతి ఆరిఫ్ అలవెన్స్ 12,000/-వేల రూపాయలు ప్లస్ షిల్లును వైరా పాషా స్పాన్సర్ చేశారు.అలాగే టోర్నమెంట్ మొత్తంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన కడప నవీన్ కు వేల సిరీస్ అవార్డులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొంది స్తాయని క్రీడలు ఆటగాళ్ల మధ్య మాత్రమే కాదు, దేశాల మధ్య, సంస్కృతుల మధ్య అంతరాలను తొలగిస్తాయన్నారు. క్రీడల్లో సహకారం, సమన్వయం, దృఢ నిశ్చయం, సహనం వంటి లక్షణాలు పెంపొందుతాయన్నారు వ్యక్తుల మధ్య, సమాజాల మధ్య స్నేహ బంధాలను పెంపొందించడానికి సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సయ్యద్ హఫీజ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య సర్పంచ్ వజ్జా ఉమా ఆళ్లపల్లి ఉపసర్పంచ్ సయ్యద్ ఆరిఫ్ సిపిఐ నాయకులు వచ్చా పగడయ్య రాంబాబు చిరంజీవి మేనేజ్మెంట్ ముక్తియార్ ఖయ్యూం ఫయాం తౌహీద్ ఆరిఫ్ కాలిద్ సమీర్ నవీన్ అడప సాయి చింటూ సల్మాన్ అడ్డు అబ్బాస్ వినోద్ ప్రణయ్ హనీఫ్ రహీం తేజ స్టాలిన్ ఖదీర్ మతిన్ నదీమ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల యువత నుండి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

- జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్



**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 28:** 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులముల కార్యకరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆమోదిత మొదటి విడత పథకాల కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఏప్రిల్ 2 వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. ద్విచక్ర వాహన లక్ష్యం 185 యూనిట్లకు గాను 608 దరఖాస్తులు, ఈ.వి. త్రిచక్ర వాహనం (సరకు/ప్రయాణికుల రవాణా) లక్ష్యం 91 యూనిట్లకు గాను 838 దరఖాస్తులు, వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం లక్ష్యం 19 యూనిట్లకు గాను 73 దరఖాస్తులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రామాల్లో పోలీస్ చట్టాలపై అవగాహన చేస్తున్న కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహామూర్తి

- పలాసలోని మెజార్టీ గ్రామాల్లో నారీ శక్తి యాప్ పై అవగాహన సదస్సు లు చేసిన స్థానిక ఎస్ ఐ నరసింహమూర్తి







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలోనీ పలాస నియోజకవర్గం లోని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇక్కడ. ఎస్ ఐ నరసింహమూర్తి ఆధ్వర్యములో మండలములో మెజార్టీ గ్రామాల్లో నారీ శక్తి యాప్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలను అవగాహన చేసే సదస్సులు నిర్వహించిన ఘనత ఇక్కడ ఎస్ ఐ నరసింహమూర్తి దాటుతుంది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..నిన్న చిన్న గురుదాసుపురం ,శనివారము మున్సిపాలిటీ పరిధిలోనీ పెంటి భద్ర లో ను పోలీసు చట్టము పై ప్రజలను అవగాహన కల్పించాలన్న సదస్సులు నిర్వస్తున్నారు కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి అని చెప్పక తప్పదు. ఇందులో భాగంగా జాతీయ రహదారి వద్ద వాహన దారులకు హెల్మెట్ తో ప్రయాణము చేయాలని ,ప్రాణాలను కాపాడుకోవడం మంచిదని కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి అవేర్నెస్ గా కార్యక్రమాలు చేస్తున్నారు .

# రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో కమర్షియల్ కార్యకలాపాలు

- పార్కింగ్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు.
- కమర్షియల్ వినియోగానికి అనుమతులు లేకపోయినా పెద్ద ఎత్తున వ్యాపారాలు.
- షాపింగ్ మాల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిన అధికారులు.
- యాజమాన్యం నుండి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం ఇవ్వని వైనం.
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పు అంటున్న అధికారులు.




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి**
సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఉన్న వాసవి వస్త్రాల య షాపింగ్ మాల్ పై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ (నివాస) బిల్డింగ్ పర్మిషన్‌తో నిర్మి ంచబడిన ఈ భవనాన్ని ప్రస్తుతం కమర్షియల్ షాపింగ్ మాల్‌గా వినియోగిస్తున్నట్లు వెల్లువెత్తుతున్నాయి.

**స్థానికుల వివరాల ప్రకారం..**ఈ భవనానికి కమర్షియల్ వినియోగానికి అవసరమైన అనుమతులు లేకపోయినా పెద్ద ఎత్తున వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వస్త్రాల దుకాణం ఏర్పాటు చేసి రోజువారీగా భారీగా కస్టమర్ల రాకపోకలు పెరిగాయి. అయితే, భవనానికి ఎలాంటి ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయకపోవడంతో, కస్టమర్లు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. దీంతో ఆ వీధిలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారి, స్థానికులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.అదే వీధిలో పాఠశాలు ఉండడం తో విద్యార్థులకు బ్యాంకు కు వచ్చే కస్టమర్ కు చాలా ఇబ్బందులు ఎదురైతున్నాయని మండిపడుతు న్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి,అనుమతుల అంశంపై విచారణ జరిపి,నిబం ధనలకు విరుద్ధంగా కమర్షియల్ వినియోగం ఉంటే చర్యలు తీసుకోవాలి పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

**రెసిడెన్సీ పేరుతో కమర్షియల్ కార్యకలాపాలకు చెక్**
సిరిసిల్ల పట్టణంలో ఉన్న వాసవి వస్త్రాలయ షాపింగ్ మాల్‌పై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. రెసిడెన్షియల్ బిల్డింగ్ పర్మిషన్‌తో నిర్మాణం చేపట్టి, ప్రస్తుతం కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన మున్సిపల్ అధికారులు యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.
మున్సిపల్ వర్గాల ప్రకారం, ఆ భవనానికి కేవలం రెసిడెన్సీ (నివాస) అనుమతి మాత్రమే ఇచ్చినప్పటికీ, అనుమతులకు విరుద్ధంగా షాపింగ్ మాల్‌గా మార్చి వ్యా పారం కొనసాగి స్తున్నా రు. దీనిపై ఇప్పటికే వివరణ కోరుతూ నోటీ సులు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు యాజ మాన్యం నుంచి ఎలాంటి సమాధానం రాలేదని తెలిపారు.
అనుమతుల ఉల్లంఘ నతో పాటు పార్కింగ్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం వల్ల స్థానికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, త్వరలోనే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. రెసిడెన్సీ పేరుతో కమర్షియల్ వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.


మున్సిపల్,కమిషనర్ సిరిసిల్ల

## మెదక్: పోగొట్టుకున్న నగల బ్యాగును.. 2 గంటల్లో తెచ్చి ఇచ్చిన పోలీసులు



**మెదక్ జిల్లా :** మనదని రాసుంటే.. కాస్త అదిగో, తరిగో తిరిగి మనవద్దకే చేరుతుంది.. అదేదో సినిమాలో కమెడియన్ రఘుబాబు నోటి నుంచి వచ్చిన ఫన్నీ డైలాగ్ ఇది. అచ్చం ఇలాం టి ఘటనే మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఓ జంట.. తమ నగల బ్యాగ్ పోగొట్టుకుంది. బైక్ మీద వెళ్తున్న సమయంలో నగలతో ఉన్న బ్యాగ్ చేజారిపోయింది. అయితే ఈ విషయాన్ని గమనించకుండా ఆ దంపతులు ముందుకు వెళ్లిపోయారు. కొంచెం దూరం వెళ్లిన తర్వాత బ్యాగ్ పోయిన విషయాన్ని గుర్తించి ఆందోళ నకు గురయ్యారు. ఆ తర్వాత వెంటనే అప్రమ త్తమై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కూడా అంతే వేగంతో స్పందించట ంతో.. ఆ నగల బ్యాగు తిరిగి వారివద్దకే క్షేమంగా చేరింది. రెండు గంటల్లోనే పోయిన నగల బ్యాగును బాధితుల వద్దకు చేర్చిన తూప్రాన్ పోలీసులపై ప్రశంసలు కురుస్తున్నా యి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తూప్రాన్ పరిధి లోని అల్లాపూర్ గ్రామంలో ఉండే నరసింహు లు అనే వ్యక్తి, తన భార్యతో కలిసి కుమార్తె దగ్గరకు వెళ్తున్నారు. 9 తులాల బంగారం తీసుకుని, రెండు బ్యాగులతో బైక్ మీద కుమార్తె దగ్గరకు బయల్దేరారు. అయితే బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో ఓ స్పీడ్ బ్రేకర్ దాటే సమయంలో.. వీరు తీసుకెళు తున్న నగల బ్యాగు బైక్ మీద నుంచి కిందకు పడిపోయింది. ఈ విషయాన్ని గమనించకుండా నరసింహులు దంపతులు చాలా దూరం అలాగే వెళ్ళిపోయారు. మార్గ మధ్యలో బ్యాగ్ పోయిన సంగతిని గుర్తించారు. ఆ వెంటనే అప్రమత్తమై డయల్ 100కు ఫోన్ చేసి అసలు విషయాన్ని చెప్పారు.బాధితుల ఫిర్యాదుతో సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ గంగరాజులు వెంటనే రంగంలోకి దిగారు. సీసీ కెమెరాల ఆధారంగా నగల బ్యాగు బైక్ మీద నుంచి కిందపడిన సమయంలో అటుగా వెళ్లిన వారిని పరిశీలించారు. ఈ సమయంలోనే నాగరాజు, కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు ఆ బ్యాగును తీసుకున్నట్లు గుర్తించారు. అయితే పోలీసులు వారి వద్దకు వెళ్లేసరికి.. అలాగే నిజాయితీ తమకు దొరికిన బ్యాగును అప్పగించి, సన్మానించారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## అసెంబ్లీలో మైనింగ్ అంశంపై వాడివేడి చర్చ... హరీశ్ రావు సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, మార్చి 28:** తెలంగాణ అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు. రక్షకుడే భక్షక ుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుత ోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుం టే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని మాజీ మంత్రి తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివే యాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు.ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచే శాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌజ్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌజ్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌజ్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు.మంత్రి శ్రీధర్ బాబు సీరియస్‌హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారు: సీతక్కహరీష్ రావు అసలు ఉద్దేశ్యం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశ్యపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేండ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ. . పదేళ్ల జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేండ్లు అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. హరీశ్ రావు కోరినట్లు హౌజ్ కమిటీ అడగడం సరికాదని.. విచారణ జరిపి తామే చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సాండ్ మాఫియాలో దళితులను కొట్టినప్పుడు ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని వివేక్ ప్రశ్నించారు.హరీశ్ నీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకో: మంత్రి శ్రీధర్‌వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. క్రషన్ కంపెనీకి సంబంధించి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారని.. కానీ బీఆర్ఎస్ వెనక్కి పోతోందన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా రని మండిపడ్డారు. ఆ కంపెనీలో మంత్రి డైరెక్టర్ కాదని.. చైర్మన్ కాదని.. ఆ కంపెనీతో మంత్రికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే తప్పా అని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీ తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## పుష్కలంగా యూరియా నిల్వలు, ఇక నో టెన్షన్



**హైదరాబాద్, మార్చి 28:**తెలంగాణలో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. యూరియా సరఫరాపై కీలక అప్డేట్ ఇచ్చింది. ప్రస్తుతం దేశంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెప్పింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయంగా ఎరువుల సరఫరా వ్యవస్థపై నీలినీడలు కమ్ము కునేలా చేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో యూరియా ధరలు 12 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగినప్పటికీ.. దేశీయంగా ఎరువుల ధరలను పెంచే ప్రసక్తే లేదని కేంద్రం స్పష్టం చేసింది. రానున్న వానాకాలం సీజన్ ప్రారంభం వరకు దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 61.14 లక్షల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పింది. ఇది గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే దాదాపు 5.92 లక్షల టన్నులు అధికం. యుద్ధం కారణంగా సరఫరా గొలుసు దెబ్బతిన్నప్పటికీ.. ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం వల్ల ఓడరేవులకు ఇప్పటికే 10 లక్షల టన్నుల యూరియా చేరుకుంది. దేశీయంగా యూరియా ఉత్పత్తి కూడా 23 శాతం పెరిగి, రోజుకు 67,000 టన్నులకు చేరడం గమనార్హం. ఎరువుల తయారీ కేంద్రాలకు సహజ వాయువును నిరంతరాయం గా సరఫరా చేయాలని కేంద్రం ఆదేశించిం ది.భారతదేశం తన యూరియా అవసరాల కోసం ప్రధానంగా పశ్చిమాసియా దేశాలపై ఆధారపడుతుంది. ముఖ్యంగా తయారీకి అవసరమైన సహజ వాయువులో 41 శాతం ఖతార్ నుంచే వస్తుంది. అలాగే ఒమన్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాల నుండి దిగుమతులు నిలిచిపోవ డంతో.. కేంద్రం ఇప్పుడు ప్రత్యామ్నా య మార్గాలను అన్వేషిస్తోంది. రష్యా, బెలారస్, మొరాకో, అమెరికా, కెనడా మరియు నైజీరియా వంటి దేశాల నుండి ఎరువులు, గ్యాస్ కొనుగోలుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. మే నెల వరకు ఇబ్బంది లేకపోయినా.. జూన్ నుంచి పెరిగే డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టింది.తెలంగాణ కూడా ఈ విషయంలో అప్రమత్తమైంది. రాష్ట్రంలో వానాకాలం సీజన్‌కు సుమారు 10.50 లక్షల టన్నుల యూరియా అవసరమవుతుంది. ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో.. ఏప్రిల్ నుంచే బఫర్ స్టాక్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జూన్ తర్వాత తలెత్తే డిమాండ్‌ను తట్టుకోవడానికి ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నెలకు 2 లక్షల టన్నుల చొప్పున యూరియా కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు.

## పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలి'



**రుద్రంపూర్, మార్చి 28 :**
సింగరేణి కార్మికుల కుటుంబాల జీవన సమస్య లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి కొండ మల్లికార్జున రావు అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి కార్మి కుల మెడికల్ అన్‌ఫిట్ కారణంగా సంస్థపై ఆర్థిక భారం పడుతోందని చేసిన వ్యాఖ్యలు కార్మిక వ్యతిరేకమని ఆయన అన్నారు. సిం గరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ శనివారం కొత్తగూడెం ఏరియాలోని పివికే-5 గని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాం చ్ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్మికులు శనివారం వినూత్నంగా నిరసన తెలిపారు. కార్మికులు మొఖాలకు నల్ల రిబ్బన్లు కట్టుకుని ప్లకార్డులతో ఆందోళన చేపట్టి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆ వ్యాఖ్యలను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభు త్వ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ నాయ కులు సింగరేణి ప్రధాన ఎదుట దొంగ నిరసన చేపట్టడం ఆశ్చర్యకరమని విమర్శించారు.




## కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్:**
తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో తాము పాల్గొనమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మత్తు వదిలించుకోవడానికే మైదానంలోకి రమ్మంటున్నామని ఎద్దేవా చేశారు. మైదానంలోకి తాము రామంటూ కేటీఆర్ అంటుంటే ఏం చేయగలమని అన్నారు. 'మావి వేరే గేమ్స్, కేటీఆర్‌వి మరో రకమైన గేమ్స్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు మంత్రి.బీఆర్ఎస్ వాళ్లు ఆడే గేమ్స్ పెట్టడం సాధ్యం కాదు కదా? అంటూ చురకలు అంటించారు మంత్రి వాకిటి శ్రీహరి. తాము ఫిట్ తెలంగాణ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. ఆరోగ్య తెలంగాణ ఉండాలని సీఎం ఆలోచన చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలకు డ్రగ్స్ వంటి ఆలోచనలు రాకుండా ఆటల వైపు మళ్లుతారని వాకిటి పేర్కొన్నారు. కాగా, నేటి నుంచి రెండ్రోజులపాటు జరిగే లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్-2026లో తమ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొనరంటూ ఎమ్మెల్యే కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.ప్రజా సమస్యలపై చర్చించకుండా క్రీడా పోటీలు అవసరమా? అంటూ ప్రశ్నించారు కేటీఆర్. శాసనసభ సమయం వృథా చేయడం తగదని.. కనీసం ఇంకో 10 రోజులు సమావేశాలను కొనసాగించాలని అన్నారు. దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు. కాగా, ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రజాప్రతినిధులకు క్రీడా పోటీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.



# వాలీబాల్ నేపథ్యంలో వరుణ్ తేజ్ 'బరి'

# క్లాప్ కొట్టిన పవన్ కల్యాణ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త సినిమా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'బరి' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయన క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు .హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ వేడుక జరిగింది. ఈ సినిమాకు వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. తన సొంత



నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదువంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలోని వాలీబాల్ క్రీడ ఆధారంగా ఈ సినిమాను హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' అనే హారర్ కామెడీ సినిమా షూటింగ్‌లో చివరి దశలో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'బరి' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# వెంకటేశ్, కల్యాణ్‌రామ్‌తో అనిల్ రావిపూడి కొత్త సినిమా!



వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా ఒక భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.

ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'భగవంత్ కేసరి', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ చిత్రమిది. సురేశ్ ప్రొడక్షన్స్, అర్చన ఈ సినిమాను సమర్పిస్తుండగా, జీ స్టూడియోస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ఈ ప్రాజెక్టుకు తాత్కాలికంగా  అనే వర్కింగ్ టైటిల్స్ పెట్టారు.వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఇది ఐదో సినిమా కావడం విశేషం. వీరిద్దరి కలయికలో గతంలో వచ్చిన »F2», »F3', 'సంక్రాంతికి వస్తున్నాం', »MSG» వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. అలాగే, 'పటాస్' వంటి సూపర్ హిట్ తర్వాత కల్యాణ్ రామ్‌తో అనిల్ రావిపూడికి ఇది రెండో సినిమా. దీంతో ఈ కొత్త ప్రాజెక్టుపై అంచనాలు భారీగా పెరిగాయి.

ఈ సినిమాను పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నట్టు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే పూజా కార్యక్రమాలతో సినిమాను లాంఛనంగా ప్రారంభించనున్నారు.



# కొలిక్కిరాని వివాదం..

## 'జననాయగన్' మరోసారి రిలీజ్ వాయిదా?

తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన చిత్రం 'జననాయగన్'. నిజానికి ఈ సినిమా ఈ జనవరిలోనే విడుదల కావాల్సింది. కానీ, కొన్ని కారణాల వల్ల సినిమా విడదుల వాయిదా పడుతూ వస్తుంది. తాజ నివేదికల ప్రకారం ఈ సినిమా విడుదల మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. విజయ్ పుట్టినరోజున ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. జూన్ 22న హీరో పుట్టినరోజు కావడంతో ఈ సినిమాను జూన్ 18వ తేదీన విడుదల చేస్తారని అంతా భావించారు. అయితే ఈ తేదీకి కూడా సినిమా రావడం కష్టమే అని తెలుస్తోంది. ఈ సినిమాను నిర్మించిన కెవిఎన్ ప్రొడక్షన్స్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో యశ్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా ఒకటి. ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. దీంతో జులైలో 'జననాయగన్'ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది.



# పట్టు పరికిణిలో ఆకట్టుకుంటున్న వైష్ణవి చైతన్య!

వైష్ణవి చైతన్య ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఆమె పట్టు పరికిణి ధరించి దిగిన ఫోటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. వెండితెరపై ఎంత గ్లామరస్‌గా కనిపించినా, ఇలాంటి సంప్రదాయ దుస్తుల్లో ఆమెను చూడటం తమకు ఎంతో ఇష్టమని ఫాలోయర్స్ కామెంట్స్ చేస్తున్నారు. కేవలం ఫోటోలతోనే కాకుండా, తన కళ్ళతోనే హావభావాలను పలికిస్తూ కుర్రకారు గుండెల్లో గంటలు కొట్టిస్తోంది. ఈ ఫోటోలు చూస్తుంటే వైష్ణవి తన తదుపరి సినిమాల కోసం ఎంతగా సిద్ధమవుతుందో అర్థమవుతోంది ఆనంద్ దేవరకొండతో మరో క్రేజీ ప్రాజెక్ట్: కెరీర్ విషయానికి వస్తే, వైష్ణవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. 'బేబీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మళ్ళీ ఆనంద్ దేవరకొండతో కలిసి 'ఏ పిక్' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. గత ఏడాది సిద్ధూ జొన్నలగడ్డ సరసన 'జాక్' మూవీలో నటించి మెప్పించిన ఈ భామ, ఇప్పుడు ఈ కొత్త సినిమాతో తన సక్సెస్ గ్రాఫ్‌ను మరింత పెంచుకోవాలని చూస్తోంది.ఆశ్రీంశీ =ముఁల - లగాన్..దంగల్..బుచ్చిబాబు భలే ప్లాన్ చేశాడే! కోలీవుడ్‌లోనూ వైష్ణవి హవా.. వరుస ఆఫర్లు: వైష్ణవి క్రేజ్ కేవలం టాలీవుడ్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు పక్కనే ఉన్న కోలీవుడ్‌లోనూ ఈమె పేరు మారుమోగుతోంది. తమిళ స్టార్ హీరో ఆర్య సరసన ఒక క్రేజీ ప్రాజెక్టులో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే హీరో విష్ణు విశాల్ సరసన మరో తమిళ చిత్రంలో నటించే అవకాశం వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే చర్చలు కూడా మొదలయ్యాయని తెలుస్తోంది. ఇవే కాకుండా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీలో కూడా ఆమె కీలక పాత్ర పోషిస్తోంది

# కరుప్పుపై భారీ హైప్.. టెన్షన్ లో ఫ్యాన్స్

సూర్య నటించిన కరుప్పు సినిమా రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఇది సూర్య కెరీర్‌లో ఒక కీలక మలుపుగా మారుతుందా అనే ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తోంది. గత కొన్ని సినిమాలుగా ఆయన చేసిన ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, ఫ్యాన్స్ కోరుకునే సూర్య మాత్రం కనిపించలేదనే భావన ఉంది. ఈ నేపథ్యంలో కరుప్పు ఆ లోటును తీర్చగలదా అన్నది ఇప్పుడు ప్రధాన చర్చాంశంగా మారిందిఈ సినిమాను కేవలం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మాత్రమే కాకుండా, ఒక స్పష్టమైన సోషల్ మెసేజ్ తో తెరకెక్కించినట్లు చెప్పడం ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం తమిళ సినీ పరిశ్రమలో హీరోలను ఎక్కువగా రౌడీలు లేదా పోలీసులుగా చూపించే ట్రెండ్ పెరిగిందని, దీంతో పాత్రల్లో సహజత్వం, వైవిధ్యం తగ్గిపోయిందని బాలాజీ అభిప్రాయపడుతున్నారు. కరుప్పు ద్వారా సాధారణ మనుషుల కథలను, రోజువారీ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలను తెరపైకి తీసుకురావడానికి బాలాజీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.



## ప్రభాస్ సినిమాలో రోల్..

# విమర్శలపై స్పష్టత ఇచ్చిన నటి రాశి

ప్రభాస్ సినిమాలో నటించడంపై తాను చేసిన వ్యాఖ్యల గురించి సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై సీనియర్ నటి రాశి స్పందించారు. ప్రభాస్‌కు తల్లి పాత్రలో తప్ప మరే ఇతర పాత్రలోనైనా నటించడానికి సిద్ధమేనని, సోదరి పాత్ర చేయనని తాను చెప్పలేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'అనుమాన పక్షి' సినిమా ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ప్రభాస్ అంటే ఇష్టమని, కానీ ఆయనకు తల్లిగా మాత్రం నటించనని రాశి చెప్పిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందించడంతో ఆమె ఈ వివరణ ఇచ్చారు. ప్రభాస్ సినిమాలకు గతంలో డబ్బింగ్ చెప్పినా, ఆయన్ను కలవలేకపోయానని కూడా ఆమె గతంలో పేర్కొన్నారు.

'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ దర్శకత్వంలో రాగ్ మయూర్ హీరోగా 'అనుమాన పక్షి' తెరకెక్కింది. ఈ చిత్రంలో తన పాత్ర గురించి వినగానే ఎలాంటి సందేహం లేకుండా ఒప్పుకున్నానని రాశి తెలిపారు. హీరోయిన్‌గా 148 సినిమాలు చేశానని, ఆ అనుభవంతో ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది ధీమాగా చెబుతున్నానన్నారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com